# MODEL PAPER

## SOCIAL STUDIES - Paper – I

(తెలుగు మీడియం)

## PART - A

Class : X (Max. Marks : 35) [Time : 2 Hrs.

---

## SECTION - I (Marks : 10)

**సూచన :** **క్రింది వానిలో ప్రతి గ్రూపు నుండి కనీసం రెండు ప్రశ్నలకు తగ్గకుండా మొత్తం ఐదు ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.**

## GROUP - A

1. భూగర్భ జలవనరులను అంతర్గత, బాహ్య ప్రవాహంలో ఏ ప్రక్రియ ఎక్కువగా ప్రభావితం చేస్తుంది?
2. అటవీ నిర్మూలన వల్ల భూమి వేడెక్కడం జరుగుతుంది. అడవులను నిర్మూలించడాన్ని ఆపడానికి ఏవైనా నాలుగు సుచనలు చేయండి.
3. ఈ క్రింది బార్ గ్రాఫ్ ను పరిశీలించి క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.




i. ఏ సంవత్సరంలో స్త్రీ, పురుష నిష్పత్తిలో వ్యత్యాసం ఎక్కువగా ఉంది?

ii. లింగ నిష్పత్తి అనగానేమి?

4. " పట్టణీకరణ పెరగడమంటే ప్రజల అవకాశాలు పెరగడం, ఆర్థిక కార్యకలాపాలు పెరగడం వంటి ఒక్కటే కాదు. దాని వల్ల ఎన్నో సమస్యలు కూడా ఉత్పన్నమవుతాయి". – పట్టణ ప్రజల జీవన పరిస్థితులపై నీ అభిప్రాయం ఏమిటి?

## GROUP - B

5. "సగటు" ఎందుకు ఉపయోగిస్తాం? దీనిని ఉపయోగించటంలో ఏమైనా పరిమితులున్నాయా?
6. ఆర్థిక కార్యకలాపాలను ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలుగా విభజించటం ఉపయోగకరమేనా?




7. ఈ క్రింది పటమును పరిశీలించి ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.

i. భారతదేశంలో ఉత్తర దిక్కుకు వెళ్ళే కొలదీ ఉష్ణోగ్రతలో నీవు గమనించిన మార్పు ఏమిటి?

ii. ఏ, యే రాష్ట్రాలలో జనవరికో $20^0$ C సగటు ఉష్ణోగ్రత నమోదైంది?

8. " వలస కుటుంబాలలోని అధిక శాతం పిల్లలు బడి మధ్యలో మానివేస్తారు." దీనితో మీరు ఏకీభవిస్తారా? మీ సమాధానానికి కారణాలు పేర్కొనండి.

## SECTION -II (Marks = 4)

**సూచన : క్రింది వానిలో ఏవైనా నాలుగు ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.**

9. "జనసాంద్రత" అంటే ఏమిటి?
10. భారతదేశ ప్రధాన భౌగోళిక విభజనలు ఏవి?
11. ప్రజా పంపిణీ వ్యవస్థ గురించి రెండు వాక్యాలు రాయండి.
12. సుస్థిర అభివృద్ధి అనగానేమి?
13. భారతదేశ ఔట్ లైన్ మ్యాప్ ను గీసి, నైరుతీ ఋతుపవనాలు వచ్చే దిశా మార్గమును చూపుము.
14. బహుళ పంటల సాగు ఏ విధంగా ఆర్థికంగా మేలని మీరు భావిస్తున్నారు?

## SECTION -III (Marks = 16)

**సూచనలు : క్రింది వానిలో ప్రతి గ్రూపు నుండి రెండు ప్రశ్నలకు జవాబులు రాయండి.**
**ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.**

### GROUP - A

15. హిమాలయాలు ప్రస్తుతం ఉన్న స్థానంలో లేకపోతే భారత ఉపఖండ శీతోష్ణస్థితులు ఎలా ఉండేవి?
16. భూగోళం వేడెక్కడంలో మానవుని పాత్రను తెల్పండి.
17. "భూగర్భ జలాలకు సంబంధించి ప్రస్తుత చట్టాలు ఇప్పటి పరిస్థితులకు అనువైనవి కావు. భూమి హక్కుకీ, భూగర్భ జలాలపై హక్కుకీ సంబంధం కలపటం అన్నది ఈ నియమాలలో ఉన్న లోపం. భూమి పై నుంచి భూగర్భ జలాలను తోడుకోవాలి కాబట్టి ఈ నియమాలను రూపొందించారు. భూమి కింద నుంచి తీసిన భూగర్భజలాలపై ఆ భూ యజమానికి హక్కు ఉందని భావించారు. దీని అర్థం భూగర్భజలాలపై భూమి ఉన్నవాళ్ళకే హక్కు ఉంటుంది. భూగర్భ జలాల నుంచి ఎంత నీటిని తోడుకుంటారన్న దానిపై ఎటువంటి పరిమితి విధించలేదు". భూగర్భజలాల వినియోగంపై చట్టాలలో ఉండాల్సిన ముఖ్య నిబంధనలను సూచించండి.
18. క్రింద ఇవ్వబడిన పట్టికను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.

| కార్మికులు | దున్నడం | విత్తడం | కలుపుతీయడం | నాట్లు | కోత | పోత | నూర్పిడి | పత్తి ఏరడం |
|---|---|---|---|---|---|---|---|---|
| పురుషులు | 214 | 197 | 215 | - | 164 | 168 | 152 | - |
| స్త్రీలు | - | 152 | 130 | 143 | 126 | 124 | 118 | 136 |

i. స్త్రీలు మాత్రమే చేస్తున్న పనులు ఏవి?
ii. పురుషులు మాత్రమే చేస్తున్న పనులు ఏవి?
iii. ఏ యే పనులలో పురుషులు మరియు స్త్రీల కూలీరేట్లలో వ్యత్యాసం ఉంది?
iv. పురుషుల కంటే మహిళలకు తక్కువ కూలీలు చెల్లించడానికి గల కారణాలను తెలపండి.

## GROUP - B

19. హిమాచల్ ప్రదేశ్ లో తలసరి ఆదాయం ఎంత? అధిక ఆదాయం ఉన్నప్పుడు పిల్లల్ని బడికి పంపడం తల్లిదండ్రులకు తేలిక అవుతుందా? చర్చించండి. హిమాచల్ ప్రదేశ్ లో ప్రభుత్వం పాఠశాలలను నడపడం ఎందుకు అవసరమయ్యింది?
20. **ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో చెత్త, కాలుష్య విడుదల సమస్యలను అధిగమిస్తున్న వివిధ పద్ధతులను పేర్కొనండి.**
21. భారతదేశ ప్రజలు వాణిజ్య సరళీకరణ వల్ల ఏ విధంగా లాభపడ్డారు?
22. **ఆహార ఉత్పత్తి మరియు ఆహార భద్రతల మధ్య సంబంధాన్ని వివరించుము?**

## SECTION - IV (Marks : 5)

23. మీకివ్వబడిన భారతదేశ పటంలో ఈ క్రింది వానిని గుర్తించుము.

A) 1) నర్మదా నది 2) ఆరోయ కొండ 3) రాజస్థాన్ 4) కోల్ కతా 5) కొంకణ్ తీరం

(Or)

B) 1) కుడంకుళం 2) తుంగభద్రా నది 3) **K2 శిఖరం** 4) అరుణాచల్ ప్రదేశ్ 5) 82 ½ ° తూర్పు రేఖాంశం

# MODEL PAPER
## SOCIAL STUDIES - Paper – I
## (తెలుగు మీడియం)
### PART - B

Class : X (Max. Marks : 15) [Time : 30 Mts.

**I. ఈ క్రింది ప్రతి ప్రశ్నకు నాలుగు సమాధానాలు ఇవ్వబడినవి. వానిలో సరియైన సమాధానమును సూచించు అక్షరమును ఎదురుగానున్న బ్రాకెట్టునందు గుర్తించుము. 20 X ½ = 10 M**

**1. తప్పుగా ఉన్న వాక్యాన్ని గుర్తించండి.** ( )

A) ఉష్ణమండల ప్రాంతాలు భూమధ్యరేఖ సమీపంలో ఉన్నాయి.

B) కర్కట రేఖకు దక్షిణంగా ఉష్ణమండల ప్రాంతం కలదు.

C) భూమి ఉపరితల ఉష్ణోగ్రతలు సూర్యపుటముపై ఆధారపడి ఉంటుంది.

D), భూమధ్యరేఖ నుండి ధ్రువాల వైపు వెళ్ళే కొలదు ఉష్ణోగ్రతలు పెరుగుతాయి.

**2. లింగ వివక్ష అనగా**

A) స్త్రీలు మరియు పురుషులు B) పురుషులు మహిళల పట్ల అసమాన భావాన్ని ప్రదర్శించడం

C) స్త్రీ మరియు పురుష సమానత్వం D) పురుషులను స్త్రీలు పూజించడం

**3. వ్యవస్థీకృత రంగానికి చెందినది**

A) బ్యాంకులు B) ప్రభుత్వ పాఠశాలలు C) చిన్న తరహా వ్యవసాయం D) రైల్వేలు

**4. క్లైమోగ్రాఫ్ సూచించునది** ( )

A) ప్రదేశపు ఎత్తు B) సగటు ఉష్ణోగ్రత

C) సముద్ర సామీప్యత D) అక్షాంశాలు

**5. ఏ రెండు నదుల కలయిక వలన గంగా నది ఏర్పడుతుంది** ( )

A) భాగీరథి, నర్మద B) భాగీరథి యమున

C) భాగీరథి, అలకనంద D) భాగీరథి, బ్రహ్మపుత్ర

**6. ఇది సింధూ నది ఉపనది కాదు**

ఎ) రావి బి) జీలం సి) సట్లెజ్ D) లోహిత్

**7. అంతర్జాతీయ వలస అనగా** ( )

A) ప్రజలు గ్రామాల నుండి నగరాలకు వలస వెళ్ళడం

B) ప్రజలు నగరాల నుండి గ్రామాలకు వలస వెళ్ళడం

C) ప్రజలు ఒక దేశం నుండి వేరొక దేశానికి వలస వెళ్ళడం

D) ప్రజలు ఒక నగరం నుండి వేరొక నగరానికి వలస వెళ్లడం

**8. WTO అనునది** ( )

A) భారత సంస్థ B) అంతర్జాతీయ సంస్థ

C) అమెరికా సంస్థ D) జపాన్ సంస్థ

**9. ప్రభుత్వం ఆహార ధాన్యాల నిల్వలను ప్రధానంగా __________ ద్వారా సేకరిస్తుంది.** ( )

A) BCCI B) FICCI C) FCI D) IDBI

**10. ఏ పర్వతాలకు "సహ్యాద్రులు" అని పేరు కలదు** ( )

A) సాత్పూరా B) వింధ్య C) ఆరావళి D) పశ్చిమ కనుమలు

**11. 2009-10 సంవత్సరంలో స్థూల జాతీయోత్పత్తిలో సేవారంగం వాటా** ( )

ఎ) 20-30% B) 30-40% సి) 50-60% D) 70%

**12. భారతదేశ ఉత్తర భాగం దీనికి చెందుతుంది** ( )

A) ఆయనరేఖా శీతోష్ణస్థితి B) ఉప ఆయనరేఖా శీతోష్ణస్థితి

C) ఆయనరేఖా తీర ప్రాంతం D) ఉష్ణమండల ఎడారి మండలం

**13. 2013 భారతదేశపు మానవాభివృద్ధి సూచిక స్థాయి** ( )

A) 92 B) 136 C) 146 D) 149

**14. ఏ రాష్ట్రంలోని గ్రామాలలో చురుకైన మహిళా మండళ్ళు చూడవచ్చు** ( )

A) పంజాబ్ B) ఆంధ్ర ప్రదేశ్ C) హిమాచల్ ప్రదేశ్ D) బీహార్

**15. 'సుందర్బన్స్' ఏ రాష్ట్రంలో ఉన్నాయి**

ఎ) తమిళనాడు బి) ఒడిషా సి) కేరళ డి) పశ్చిమ బెంగాల్

**16. భారతదేశం నుండి నైపుణ్యంలేని కార్మికులు పెద్ద సంఖ్యలో ఎక్కడకు వలస వెళుతున్నారు?**

A) యూరోపియన్ దేశాలకు B) ఆఫ్రికన్ దేశాలకు

సి) పశ్చిమాసియా దేశాలకు D) దక్షిణ అమెరికా దేశాలకు

**17. భారతదేశంలో వివిధ శీతోష్ణస్థితులు ఉండుటకు కారణం** ( )

A) సముద్ర సామీప్యత, ఎత్తైన పర్వతాలు B) జీవనదులు ఉండటం

C) ఎడారులు, మైదానాలు D) విశాల ప్రాంతం, అక్షాంశాల తేడా

**18. నైరుతి రుతుపవన కాలంలో వర్షచ్ఛాయా ప్రాంతం** ( )

A) ఢిల్లీ B) దక్కను పీఠభూమి తూర్పు భాగం C) కాశ్మీరు D) బ్రహ్మపుత్ర లోయ

**19. ఏ రాష్ట్రంలో ధనాత్మక స్త్రీ పురుష నిష్పత్తి కలదు** ( )

A) కేరళ B) పంజాబ్ C) ఆంధ్ర ప్రదేశ్ D) బీహార్

**20. 2001, 2011 జనాభా లెక్కల ప్రకారం స్త్రీ పురుష నిష్పత్తిలో తగ్గిన వ్యత్యాసం** ( )

A) 10 B) 9 C) 8 D) 7

**II. ఈ క్రింది ఖాళీలను పూరింపుము** **5 X ½ = 2 ½ మా**

21. శివాలిక కొండలను మిష్మి కొండలని ____________________ రాష్ట్రంలో పిలుస్తారు.

22. IMR అనగా ________________________________________

23. 2011 లెక్కల ప్రకారం భారత జనాభా ______________________

24. "సైలెంట్ స్ప్రింగ్" ను వ్రాసినది ________________________________

25. సర్దార్ సరోవర్ ఆనకట్ట ________________________ నదిపై నిర్మించారు.

**III. Match the following.** **5 X ½ = 2 ½ M**

| Group A | | Group - B |
|---|---|---|
| 26. భారత బహుళ జాతి సంస్థ | ( ) | A) అంతిమ వస్తువులు |
| 27. భారత ఆహార సంస్థ | ( ) | B) ప్రాథమిక రంగం |
| 28. జల వివాదం | ( ) | C) కోకా కోలా |
| 29. హరిత విప్లవం | ( ) | D) అసంఘటిత రంగము |
| 30. సహజ వనరులను | ( ) | E) బఫర్ స్టాక్స్ |
| | | F) HYV – ఆహార ధాన్యాలు |
| | | G) టాటా మోటార్స్ |